నేడు కొల్లాపూర్ ఎంపీపీ ఎన్నిక

• ఏర్పాట్లు పూర్తి • మార్చి 1న వైస్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

కొల్లాపూర్, ఫిబ్రవరి 27: కొల్లాపూర్ ఎంపీపీ ఎన్నిక బుధవారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎంపీపీగా ఎన్నికైన గాదెల సుధారాణి 2020 సెప్టెంబర్‌లో తన పదవీకి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ గా ఉన్న భోజ్యానాయక్ ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతూ వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 10 ఎంపీపీ స్థానాలకు ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించడంతో ఖాళీగా ఉన్న కొల్లాపూర్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించేందుకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్‌ను ఎన్నికల ప్రత్యేకాధికారిగ్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నియమించారు. బుధవారం ఉదయం 11గంటలకు పరిషత్ కార్యాలయంలో ఎంపిక నిర్వహించనున్నారు.

ఎంపీపీ పీఠం బీఆర్ఎస్‌కే..

ఎంపీపీ పీఠం బీఆర్ఎస్ అభ్యర్థికే పీఠం దక్కనుంది. మండలంలో మొత్తం 9 ఎంపీటీసీ స్థానాల్లో ఆరుగురు బీఆర్ఎస్, మరో ముగ్గురు అదే పార్టీ మద్దతుదారులు ఇండిపెండెంట్‌గా గెలిచారు. ఇందులో సింగోటం ఎంపీటీసీ ఎంపీపీ పీఠాన్ని దక్కించుకున్న గాదెల సుధారాణి పదవికి రాజీనామా చేసిన విధితమే. బీఆర్ఎస్ బీఫాంతో గెలిచిన మొలచింతపల్లి ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ భోజ్యానాయక్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఫిరాయించి హస్తం పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్‌కు నలుగురు, ముగ్గురు ఇండిపెండెంట్ సభ్యులు (బీఆర్ఎస్ మద్దతుదారులు) మొత్తం ఏడుగురు సభ్యులు ఉండడంతో ఎంపీపీ పీఠం బీఆర్ఎస్ పార్టీకే దక్కనుంది. ఎంపీటీసీలను బుధవారం ఉదయం 11గంటలకు పరిషత్‌హాల్‌లో అధికారి గోపాల్ నాయక్ సమక్షంలో ఎంపీపీని ఎన్నుకోనున్నారు. ఇదిలావుండగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఎంపీపీ భోజ్యానాయక్ పై మార్చి 1న ఆర్డీవో నాగరాజు సమక్షంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు బీఆర్ఎస్ సభ్యులు తెలిపారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకే విజ్ఞాన మేళాలు

విజ్ఞానమేళాలో అంతరిక్ష రాకెట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 27 : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు విజ్ఞానమేళాలు ఎంతగానో ఉపకరిస్తాయని హెచ్ఎం ఎల్లయ్యగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పంజుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో విజ్ఞానమేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయోగాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రఘుపతిపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం అంజయ్య, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణయ్య, పుష్పలత, పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విజేతలకుబ హుమతులుఅం దజేస్తున్న జిల్లా యువజన శాఖాధికారి కోటానాయక్

కల్వకుర్తి, ఫిబ్రవరి 27 : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన అధికారి కోటానాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని తర్నికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద సేవాసమితి, నెహ్రూ యువజన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన శాఖాధికారి కోటానాయక్ హాజరై మాట్లాడారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యత సాధించాలని యువజన అధికారి చెప్పారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు శివకుమార్, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు పుట్టీలు, వలలు పంపిణీ

అమరగిరిలోఆ దివాసీలకువ లలనుప ంపిణీచేస్తున్న ఆర్డీటీ సీవో రాములు

కొల్లాపూర్, ఫిబ్రవరి 27: మండలంలోని అమరగిరి చెంచు గూడెంలో 40 ఆదివాసీ కుటుంబాలకు ఐటీడీఏ సహకారంతో ఆర్డీటీ సంస్థ మంగళవారం పుట్టీలు, వలలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సీవో రాములు మాట్లాడుతూ ఆదివాసీలు నదిలో చేపలు పట్టుకోవడానికి పనిముట్లు లేక ఉపాధి గడవడం కష్టంగా మారిందని చెంచు నాయకులు ఇటీవల మన్ననూర్‌లో ఐటీడీఏ అధికారులకు దృష్టికి తెచ్చారన్నారు. దీంతో ఐటీడీఏ అధికారుల చొరవతో 40 కుటుంబాలకు 25 పుట్టీలు, వలలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీటీ ప్రతినిధి మహేశ్, మాజీఉపసర్పంచ్ మల్లేశ్, ఎల్లూరు గూడెం వీటీడీఏ నాయకుడు నిమ్మల శివ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా మక్తల్ రాజారెడ్డి తండ్రి మక్తల్ నడిపి అనంత్ రెడ్డి, వయస్సు 35 సం॥లు, వృత్తి: వ్యాపారము, మరికల్ గ్రామము & మండలం, నారాయణపేట జిల్లా, తేది:20-02-2024 రోజున ఇంటి నుండి బైక్ మీద మరికల్ చౌరస్తాకు వెళ్ళే దారిలో నా ప్రాపర్టీ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2872/2011 (సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నారాయణపేట జిల్లా పరిధి లోనిది) పడిపోయినది. దయచేసి ఎవరికైన దొరికినచో ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.
Cell: 9440525908

CHANGE OF NAME

I, MD KAHLEELULLAH S/o MD ZAFARULLAH, M.Sc., M.Ed. School Assistant (Physical Science) ID No.1750827 shall henceforth be known as MOHAMMAD KHALEELULLAH S/o MD ZAFARULLAH for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistakes.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PASSPORT MISSING

I, SHASHANK JOSHI S/o BADRINATH JOSHI, aged 22 years has been issued passport by concern authority beaing number V4067928 and that the original passport has been lost while I have searched all around and inspite of all my efforts I could not trace it . If any one having received please contact below Number.
Cell: 7013124915

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319447-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- **గంట ముందే చేరుకోవాలి**
- **జిల్లాలో పరీక్ష రాయనున్న 13,871 మంది విద్యార్థులు**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 27: ఇంటర్మీడియట్ పరీక్షలకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 13,871 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం 5,362 మంది, ద్వితీయ సంవత్సరం 5,841 మంది , ఒకేషనల్ మొదటి సంవత్సరం1,475 మంది, ద్వితీయ సంవత్సరం 1,193 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 2 సిట్టింగ్ స్క్వాడ్స్, ఒక డీఈసీ ఎస్కాట్‌తో పాటు 32 చీఫ్ సూపరింటెండెంట్లు, 32 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, ఆరుగురు కస్టోడియన్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 27 : నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పట్టణంలో ఏడు కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైఆర్ ఎం కళాశాల, న్యూఎరా కళాశాల, కృష్ణవేణి కళాశాల, ఎంజేపీ కల్వకుర్తి, ఎంజేపీ ఊర్కొండ, టీఎస్ ట్రైబల్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఏడు కేంద్రాల్లో 1,568 మంది విద్యార్థులు పరీక్షలను రాస్తున్నట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ఎగ్జామ్ చీఫ్, సురేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందే చేరుకుని తమ కేటాయించిన గదులను చూసుకోవాలన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పాటు పరీక్షకు కావల్సిన సామగ్రి మాత్రమే తీసుకురావాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు, మెటీరియల్స్ తీసుకురావొద్దని ఆయన కోరారు. పరీక్షలకు సంబంధించి అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షించినట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రాల్లో అధ్యాపకులతో కలిసి సీటింగ్, నెంబరింగ్, వసతులను పరిశీలించారు. కేంద్రాల్లో మంచినీటితో పాటు వైద్యసిబ్బందిని, తగిన విధంగా వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

వెల్దండ ప్రభుత్వ కళాశాలలోప రీక్షలకుఏ ర్పాట్లు చేస్తున్నప్రిన్సిపాల్, సిబ్బంది.

వెల్దండలో..

వెల్దండ, ఫిబ్రవరి 27 : నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 162 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. 9 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. మోడల్ కళాశాలలో 411 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ తెలిపారు. విద్యార్థులు ఉదయం 8ః30 వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

కల్వకుర్తి ప్రభుత్వ కళాశాలలోవస తులుప రిశీలిస్తున్నప్రిన్సిపాల్, అధ్యాపకులు

అచ్చంపేటలో...

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 27: ఇంటర్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సీఎస్ వెంకటయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి మార్చి 16వ తేదీవరకు జరుగనున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగనున్నయన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రంలో డ్యుయల్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. హాల్‌టికెట్లతో పరీక్షా సమయానికంటే ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని పేర్కొన్నారు.

వంగూరులో..

వంగూరు, ఫిబ్రవరి 27 : నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల కోసం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సూపరింటెండెంట్ శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం మంచినీటి సౌకర్యంతో పాటు విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాలకు రావాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించే ప్రసక్తే లేదన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల 144 సెక్షన్ విధించడంతో పాటు ఇతరులను ఏ మాత్రం లోనికి అనుమతించబడదన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

ర్యాలీ ప్రారంభిస్తున్నలీడ్ బ్యాంక్‌మే నేజర్

• లీడ్‌బ్యాంక్ మేనేజర్ కౌశల్‌కిశోర్ పాండే

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 27: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ కౌశల్‌కిశోర్ పాండే అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణంలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెడ్పీ గ్రౌండ్‌లో ప్రారంభించారు. జిల్లాలోని వివిధ బ్యాంక్ అధికారులు పాల్గొన్న ర్యాలీ బస్టాండ్ మీదుగా నల్లవెల్లి రోడ్డు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి తిరిగి జెడ్పీ గ్రౌండ్‌కు చేరుకున్నది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన ప్రకారం ప్రతి సంవత్సరం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రతి విద్యార్థి ఆర్థిక అక్షరాస్యత పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి బ్యాంక్ ఖాతాలు తెరిచి అందులో పొదుపు చేసుకొని భవిష్యత్ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే డిజిటల్ లావాలేవీలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అకౌంట్ వివరాలు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా తెలియని వ్యక్తి ఫోన్‌కాల్ చేసుకుంటామని అడిగితే ఫోన్ ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖాధికారి రమేశ్, ఏపీజీవీబీ ఆర్ఎం రంజిత్, ఎస్‌బీఐ ఏడీఎం ఎంవీవీ సత్యనారాయణ, ఎస్‌బీఐ మేనేజర్ రాజేశ్‌బేరి పాల్గొన్నారు.

కళాశాలకు ఇన్వర్టర్ వితరణ

కల్వకుర్తి, ఫిబ్రవరి 27 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంగళవారం కల్వకుర్తికి చెందిన మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్వర్టర్, బ్యాటరీని అందజేశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు ల్యాబ్‌లో కంప్యూటర్ యథావిధిగా పనిచేసేందుకు, విద్యార్థుల సౌకర్యార్థం ఇన్వర్టర్, బ్యాటరీని కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణికి అందజేసినట్లు చంద్రకాంత్‌రెడ్డి తెలిపారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కల్వకుర్తి, ఫిబ్రవరి 27 : పట్టణంలోని నిర్మలా విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ రాజారెడ్డి, మోతీలాల్, రవి హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

వెల్దండ, ఫిబ్రవరి 27 : మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొట్ర గ్రామంలో డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్‌షెడ్, వన నర్సరీని, క్రీడా ప్రాంగాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, టీఏలు రాజ్‌కుమార్ సత్యం ఉన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

బల్మూరు, ఫిబ్రవరి 27: మండలంలోని నార్సయపల్లిలో సీసీరోడ్ల నిర్మాణానికి మంగళవారం తాసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి శైలేంద్రకుమార్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసకుంటామన్నారు. కార్యక్రమంలో దేశ్యనాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 27: మండలలోని జొన్నలబొగుడలో ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన రూ.17 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ బద్యా నాయక్, ధర్మేందర్ మంగళవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బిజినేపల్లి, ఫిబ్రవరి 27: మండలంలోని లట్టుపల్లి గ్రామానికి చెందిన మాల కృష్ణయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి బాధిత కుటుంబానికి మంగళవారం సానుభూతి తెలిపి స్థానిక నాయకుల ద్వారా రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. నగదు అందజేసిన వారిలో మాజీ ఎంపీటీసీలు మారేపల్లి చంద్రగౌడ్ ఉన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

తాడూరు, ఫిబ్రవరి 27 : మండలంలోని ఆకునెల్లికుదురు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రపంచ చెస్ చాంపియన్ హౌయిఫ్పాన్ జయంతిని పురస్కరించుకొని క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ బోర్డ్స్, రింగ్ బాల్స్‌తో పాటు వాటర్ బాటిళ్లను అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఈదమ్మ ఉత్సవాలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 27: మండలంలో ఈదమ్మదేవి ఉత్సవాలకు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో మంగళవారం (సిద్దుల వారం) సందర్భంగా భక్తులు భోనాలతో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం రైతు కుటుంబాలు పిల్లాపాపలతో ట్రాక్టర్లు, ఆటో, జీపులు, ఎడ్లబండ్లలో భారీ సంఖ్యలో తరలివచ్చారు.

అడవిజంతువుదా డిలో లేగదూడ మృతి

లేగదూడనుప రిశీలిస్తున్నఅట వీశాఖ సిబ్బంది

వెల్దండ, ఫిబ్రవరి 27 : గుర్తు తెలియని అడవి జంతువు దాడిలో లేగదూడ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. వివరాలోకెళ్తే వెల్దండకు చెందిన గంటల లక్ష్మయ్య తన పొలం వద్ద కట్టేసి ఉంచిన లేగదూడను సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో మృతి చెందింది. దీంతో పశువైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్, అటవీశాఖ సిబ్బంది లేగదూడను పరిశీలించారు. హైనాదాడిచేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

రేషన్ షాపుల్లో ఈకేవైసీ సమయం పెంచాలి

తాడూరు, ఫిబ్రవరి 27 : రేషన్ షాపుల్లో ఈ కేవైసీ సమయం పెంచాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జి విజయ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 29 వరకు మాత్రమే రేషన్ షాపుల్లో ఈకేవైసీ చేయించుకునే అవకాశం ఇవ్వడంతో చాలా మంది పిల్లలకు వేలి ముద్రలు అప్‌డేట్ కాకపోవడంతో రేషన్ బంద్ చేస్తారేమోనని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కొందరు అవగాహన లేక, పని భారం వల్ల ఈకేవైసీ చేయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వం అందరికీ అవగాహన కల్పించి ఈకేవైసీ చేయించుకోడానికి రెండునెలల గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

నాగర్‌కర్నూల్‌లో తాసీల్దార్‌కువిన తిపత్రంఅం దజేస్తున్న సీపీఎం నాయకులు

రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా పథకాలు అందించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 27 : రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.500లకు సిలిండర్, 200ల యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో తాసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్‌కార్డు ప్రాతిపాదికనే పథకాలు అందిస్తామంటే చాలా మంది నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆధారంగా అర్హులకు పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, వెంకటేశ్, సురేశ్ పాల్గొన్నారు.

కందనూలులో క్షుద్రపూజల కలకలం...!

• అనుమానితులను విచారించిన పోలీసులు • ముగ్గురిపై కేసు నమోదు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 27 : కందనూలు జిల్లాలో మరోసారి క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి. ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాలు, ఓ ప్రజాప్రజాప్రతినిధి ఇంటి ముందు క్షుద్ర పూజలకు నిర్వహించిన సామాగ్రి అర్ధరాత్రి దర్శలనమివ్వడంతో ఆందోళనకు గురవుతున్నారు. రెండురోజుల కిందట అర్ధరాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై వచ్చి నిమ్మకాయలు, కుంకుమ, పసుపు వంటి సామాగ్రితో కూడిన వస్తువులను ఇండ్ల ముందు, దుకాణాల ముందు విసిరి వెళ్లిపోయారు. భయాందోళనకు గురైన సదరు వ్యక్తులు అక్కడక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా లింగాల మండల కేంద్రానికి చెందిన ఇనాయత్, మోహీన్‌తో పాటు జిల్లా కేంద్రానికి చెందిన ఓ నాయకుడు ఉన్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానితులను విచారించి వారి ప్రమేయం ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. నిందితులు ఇంకా ఏమేం చేశారన్న విషయాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

పెండింగ్ డీఏను వెంటనే ప్రకటించాలి

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 27: రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జక్క రామస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల పక్రియను వెంటనే చేపట్టాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోతీరాం, ఉపాధ్యాక్షులుగా నాగేశ్వర్ రావు ఎన్నుకున్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

కొల్లాపూర్, ఫిబ్రవరి 27: రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈ.రామరాజుయాదవ్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

పీజీ కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన

పీజీసెం టర్‌లోని రసనతె లుపుతున్నవిదా ర్థిని, విద్యార్థులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 27: పీజీ కళాశాల ఎదుట మంగళవారం బీఆర్ఎస్వీ, ఎన్ఎస్యూ ఆధ్వర్యంలో విద్యార్థు లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కళాశాలలో హాస్టల్‌లో హాస్టల్ వసతి లేకపోవడంతో దూర ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులు భోజనం, వసతి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. విశ్వవిద్యాలయాల్లో 2,152 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. యూనివర్సిటీకి రూ.500 కోట్లు కేటాయించి నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. పీజీ హాస్టల్‌లో భోజనం, వసతి సౌకర్యం లేకపోవడంతో చదువులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వసతిని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు శేఖర్, ఎన్ఎస్యూ జిల్లా నాయకుడు దాస్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలతో కాంగ్రెస్ మోసం

- **విమర్శించడమే పనిగా పెట్టుకున్న నేతలు**
- **కర్ణాటక, తెలంగాణలలో గ్యారెంటీలను విస్మరించిన ప్రభుత్వం**
- **బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి**

సంకల్పయాత్రలో మాట్లాడుతున్న లక్ష్మణ్

కొల్లాపూర్/కోడేరు/పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 27 : కాంగ్రెస్ పార్టీ ఆరు హామీ